వికాసలో ఆధ్వర్యంలో ఆరుగురికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరేట్లో జరిగే స్పందన కార్యక్రమంలో ఇటీవల దరఖాస్తు చేసుకున్న ఆరుగురు అభ్యర్థులు వికాస ద్వారా వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరు సోమవారం స్పందన హాలులో కలెక్టర్ కృతికా శుక్లా ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి కతజ్ఞతలు తెలిపారు. కెపిటల్ కన్సల్టెన్సీ కంపెనీలో సిస్టమ్ ఆపరేటర్ ఉద్యోగానికి సతీష్, ఇన్నార్బిట్‌గా టి.కె. చక్రవర్తి, ఎవస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో నవీన్ బెంచ్‌వేల్ ఉద్యోగానికి, శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై.లి లో వి.శివశంకర్, కె.నాగ సుబ్రహ్మణ్యంలు బి.డి.ఒగా నెలకు రూ.15 వేల జీతంతో ఎంపికయ్యారు. శ్రీనిధి అసోసియేట్స్ కంపెనీలో రికవరీ ఆఫీసర్ డి.వి.రాజశేఖర్ నెలకు రూ.13,000 జీతంతో ఎంపికయ్యారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డి.ఆర్.ఒ కె.శ్రీధర్‌రెడ్డి, వికాస పీడీ కె. లచ్చారావు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎంపి గీత, కలెక్టర్ కృతిక

స్పందనలకు అర్జీల వెల్లువ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికాశుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒ, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, జడ్‌పి సిఇఒ ఎన్.వి.వి. సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 330 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తప్పనిసరిగా గడువులోగా సమస్య పరిష్కారం అయ్యేవిధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న ఎస్‌పి

పోలీస్ స్పందనకు 37 అర్జీలు

కాకినాడ కార్పొరేషన్ : కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ కు 37 అర్జీలు వచ్చాయని ఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. అర్జీదారుల సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం అర్జీదారులకు ఉచిత భోజన సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి శ్రీనివాస్, కాకినాడ ట్రాఫిక్ డిఎస్‌పి ఎం వెంకటేశ్వరరావు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

అర్జీదారుల సమస్యలు వింటున్న కమిషనర్ మహేష్‌కుమార్

కాకినాడ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం వివిధ సమస్యలకు సంబంధించి ఏడుగురు ఆర్.మహేష్‌కుమార్‌కు వినతులు అందజేశారు. సమస్యలను సత్వరమే పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాధిపతులను కమిషనర్ ఆదేశించారు. ఎడిసి సిహెచ్ నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ ఎస్ఇ వెంకట్రావు, మేనేజర్ సత్యనారాయణ, టిపిఆర్ఒ ఎం.కృష్ణమోహన్ డిఇలు, అధికారులు పాల్గొన్నారు.

పనుల పూర్తి ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరంలో .జరిగే పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని నగర కమిషనర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్యం, పూడికతీత పనులపై కార్పొరేషన్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలం వరదలు సంభవించే ప్రాంతాల్లో స్ప్రింగ్ పోస్టులను ఏర్పాటు చేయాలని, కల్వర్టుల ముందు ప్రధాన జంక్షన్లలో గ్రేటింగ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన డ్రెయిన్లలో పూడిక తీయడంపై ఇంజినీరింగ్, హెల్త్ విభాగంతో పూర్తి సమన్వయంతో పనిచేసి రాబోయ వర్షాకాలాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎడిసి నాగనరసింహారావు, ఎస్ఇ సత్యకుమారి, అధికారులు పాల్గొన్నారు.

గాయమైతే.. అంతే..

- ఉపాధి పథకంలో కనిపించని ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు
- గాయమైనా, అస్వస్థతకు గురైనా ప్రథమ చికిత్స లేదు
- కనీస సౌకర్యాలు పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు పలుగో, పారో తగిలి గాయాలైతే ఆస్పత్రికి పరుగులు పెడుతున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న విరవ పిహెచ్‌సికి వెళ్లి చికిత్స చేయించు కుంటున్నామని పిఠాపురం మండలం విరవాడ గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు మాగాపు నూకరాజు, సవరం రాజామణి, లోవమ్మ, దొండపాటి శాంతి కుమార్ తదితరులు తెలిపారు. ఈ గ్రామంలో 614 మంది యాక్టివ్ కూలీలు ఉండగా ప్రస్తుతం 280 మంది పనిచేస్తున్నారు. ఏదైనా గాయమైతే ఇబ్బందులు తప్పడం లేదంటూ ప్రజాశక్తి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా వీరంతా తమ ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్నప్పుడు పలు సందర్భాల్లో గాయాలవుతున్నాయి. కాలికో, చేతికో దెబ్బ తగిలి రక్తం కారితే గతంలో వెంటనే పని ప్రదేశంలోనే ప్రాథమిక చికిత్స చేసుకునే అవకాశం ఉండేది. గత కొంతకాలంగా మెడికల్ కిట్లు పైనుంచి రావడం లేదని పథకం అధికారులు చెబుతున్నారని కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామానికి చెందిన శీలం సుబ్బలక్ష్మి, మాత గంగావేణి, కె.లలిత కుమారి, అడప ఆదినారాయణ తదితర వ్యవసాయ కార్మికులు తెలిపారు. ఈ గ్రామంలో 840 మంది కూలీలు ఉండగా ప్రస్తుత పనులకు వెళుతున్న 270 మంది మెడికల్ కిట్లు అవసరపడటంతో సమస్యలను ఎదుర్కొంటున్నారు.

కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న 21 మండలాల్లో ప్రస్తుతం దాదాపు 85 వేల మంది పలు గ్రామాల్లో జరుగుతున్న కాలువ, చెరువు పూడికతీత పనులకు వెళుతున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేసే చోట భద్రతా సౌకర్యాలు కల్పించాలని చట్టం చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పలు సౌకర్యాలను రద్దు చేయడంతో వ్యవసాయ కార్మికులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదు. ఎండాకాలంలో ఫిబ్రవరి, జూన్ నెల్లో 20 శాతం, మార్చి, ఏప్రిల్, మే నెల్లో 30 శాతం ప్రతి కూలీకి సమ్మర్ అలవెన్స్ లు ఇచ్చేవారు. గతేడాది వరకు వీటిని సక్రమంగానే అమలు చేసినా ఈ సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయడంతో కూలీలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలసట వచ్చినప్పుడు కొంత సమయం సేద తీరేందుకు టెంట్లు, మంచినీళ్ల కోసం రూ.5, గునపం పదును పెట్టడానికి, తట్టకు రూ.5, మేట్లకు రూ.3 అలాగే 5 కిలోమీటర్లు దాటితే రవాణా ఛార్జీలు ఇలా అనేక సౌకర్యాలను పూర్తిగా తొలగించారు. ముఖ్యంగా పనిచేసే చోట భద్రతను మొత్తం గాలికి వదిలేశారు. గతంలో అయితే ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే రక్తం గడ్డ కట్టడానికి, గాయం మానడానికి వెంటనే కట్టు కట్టేవారు. దూది, అయింట్‌మెంట్, కత్తెర, మొదలైన వాటిని అందుబాటులో ఉంచేవారు. ఎండను తట్టుకోలేక లేదా ఇతర సందర్భాల్లో ఎవరైనా అస్వస్థతకు గురైతే ప్రాథమిక చికిత్స చేసుకునే అవకాశం ఉండేది.ఇప్పుడా పరిస్థితి లేదు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు కూడా మంగళం పాడేశారు.సాధారణంగా పలు గ్రామాల్లో 60 ఏళ్లు పైబడిన వారే ఎక్కువగా పనులకు వెలుతున్నారు. ఇటువంటి సమయంలో ఫస్ట్ ఎయిడ్ కిట్ సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకు గురి చేస్తున్నది.

పిఠాపురం మండలం విరవాడలో కాలువ పూడిక పనులు చేస్తున్న కూలీలు

గాయాలైతే ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది

ఉపాధి పనులు చేస్తుండగా ఇటీవల కాలుకి గాయమైతే పక్క ఊర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాను. గతంలో అయితే పనులు వద్దే దూది వేసి కట్టు కట్టేవారు. ఇప్పుడు ప్రథమ చికిత్స చేసేందుకు కిట్టు రావడం లేదని సిబ్బంది చెబుతున్నారు.

దిబ్బిడి బుల్లబ్బాయి, ఉపాధి కూలి, విరవాడ, పిఠాపురం మండలం

సౌకర్యాలు కల్పించాలి

ప్రస్తుతం ఎక్కువ మంది ఉపాధి పనులకు వెళు తున్నాం. కానీ తాము ప్రమాదానికి గురైనా, అస్వస్థత చెందినా కిట్లు అందుబాటులో ఉండడం లేదు. అత్యవసర సమయాల్లో ఆసు పత్రులకు పరుగులు పెడుతున్నాం. కావునా సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలి.

కట్ట సత్యనారాయణ, ఉపాధి కూలి, దుగ్గుదూరు, కాజులూరు మండలం

ఈవిఎంల గోదాములు పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఈవిఎం భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవిఎం, వివి ప్యాట్ రక్షణ, భద్రతపై గోదామును సోమవారం కలెక్టర్ కృతిక రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రతి నెల ఈవిఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. కాకినాడ ఆర్‌డిఒ బివి రమణ, పట్టణ తహశీల్దార్ సీతాపతి రావు, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న యనమల,చినరాజప్ప

పేదల అభ్యున్నతికి ఎన్‌టిఆర్ కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

పేద, అట్టడుగు, వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహా నాయకుడుగా ఎన్‌టిఆర్ రాజకీయ వర్గాల్లో గుర్తింపు పొందారని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ నిలువెత్తు విగ్రహాన్ని సోమవారం మాజీ మంత్రి యనమల, మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చిన్నరాజప్పలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు,తోటకూర శ్రీనివాస్, అడబాల కుమారస్వామి,కొత్తెం వెంకట శ్రీనివాసరావు(కోటి), రంది సత్యనారాయణ, తూతిక రాజు, ఎలిశెట్టి నాని,నూనె రామారావు, మొయిళ్ళ కృష్ణమూర్తి, గోపాలకృష్ణ,అరవింద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ నేత ఎన్‌టిఆర్

మినీ మహానాడు సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

- మినీ మహానాడులో వక్తలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

రాజకీయ, సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి నిస్వార్థంగా పరిపాలన చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని పలువురు వక్తలు అన్నారు. నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కాకినాడ సూర్య కళామందిరంలో సోమవారం తెలుగువారి ఆత్మగౌరవానికి వందేళ్లు పేరుతో మినీ మహానాడు కార్యక్రమం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నామన్నారు. రాజకీయాల్లో చదువుకున్న యువతకు ఆయన పెద్దపీట వేశారన్నారు. పేదలకు తిండి, బట్ట, ఇల్లు ఇచ్చి రూ.2 కిలో బియ్యం ఇచ్చి ఆదుకున్నారన్నారు. నిరుపేదలకు పెన్షన్ విధానం తీసుకొచ్చింది ఆయనే అన్నారు. విజన్ 2020 పేరుతో రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా అధికార వైసిపిపై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. పెద్దాపురం ఎంఎల్‌ఎ చినరాజప్ప, మాజీ మంత్రి బండారు సత్య నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు విలువ తెలుసుకున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, దేవినేని ఉమా మహేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, ఎస్‌విఎస్ఎన్ వర్మ, పిల్లి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంత భద్రతకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

సముద్రతీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి సముద్రతీర భద్రత కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా, విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ అదనపు ఎస్‌పి జీ.బీ.ఆర్.మధుసూదన్ రావు, కాకినాడ ఎఎస్‌పి పి.శ్రీనివాస్, కస్టమ్స్, కాకినాడ సీపోర్ట్, నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్, తీరప్రాంత పోలీస్ అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతాల్లో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని, తీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన కల్పించి, ఇందుకు పోలీస్, మెరైన్, నేవీ, కోస్ట్ గార్డ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సముద్రంలో ఉన్న బోట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అవసరమైన వాచ్ టవర్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సముద్రతీర భద్రతకు సంబంధించి అందుబాటులో ఉన్న బోటుల మరమ్మతు లకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు. వారంతాలు, ఇతర పండుగల సందర్భాల్లో సముద్ర స్నానాలు ఆచరించే సమయంలో ప్రమాదా నికి గురైన ప్రజలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు నైపుణ్యం కలిగిన గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు సూచించారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ డీఆర్‌వో కె.శ్రీరమణి, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సత్యనారాయణ, కస్టమ్స్ సూపరింటెండెంట్ శివ కుమార్, సిపిఒ పి.త్రినాథ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్ జి.యానీలా, ఐబీ డిఎస్‌పి ఎన్.నూకరాజు, మెరైన్ సిఐ సుమంత్, ఇతర అధికారులు హాజరయ్యారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

ఆర్‌టిసి బస్సు సర్వీసు కోసం వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సుమారు మూడు సంవత్స రాలుగా నిలిపివేసిన సామర్లకోట - పిఠాపురం ఆర్‌టిసి పల్లె వెలుగు బస్సు సర్వీసు వెంటనే తిరిగి నడపాలని కోరుతూ సామర్లకోట మండల తహశీ ల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మి నరస కుమారికి మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు నూతల పాటి అప్పలకొండ, ప్రధాన కార్యదర్శి కుంచే నాని బాబుఅధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చిన్న ఏరు వంతెన వద్ద వంతెన కూలి పోవడంతో మూడు ఏళ్ల క్రితం పల్లె వెలుగు బస్సును నిలిపి వేశారని, వంతెన నిర్మాణం పూర్తయిన సందర్భంగా వెంటనే సర్వీసు పునరుద్ధరించాలని కోరారు.

తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న మానవ హక్కుల సంఘం నాయకులు

రాజారామ్మోనరాయ్‌కు నివాళులర్పిస్తున్న వాకర్స్

చిరస్మరణీయుడు రామ్మోహన్‌రాయ్

ప్రజాశక్తి - కాకినాడరూరల్

సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కృషిచేసిన రాజా రామ్మోహన్ రాయ్ సంఘ సంస్కర్తగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని విశ్రాంత తహశీల్దార్ రేలంగి బాపిరాజు అన్నారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో రాజా రామ్మోహన్ రాయ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. సతీసహ గమన సాంఘిక దురా చారాన్ని రూపుమాప డానికి, వితంతు పునర్వి వాహానికి మద్దతిచ్చి, స్త్రీ విద్యకై పాటుపడ్డాడని అడబాల రత్నప్రసాద్, రాఘవరావు, సత్యానా రాయణ కొనియాడారు.

గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని వివిధ గ్రామాలలో కౌలు రైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఈశ్వరరావు సోమవారంలో తెలిపారు. మండలంలోని గ్రామాలలో కౌలు రైతు గుర్తింపుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఆ సమయంలో రైతులు సమావేశానికి వచ్చి దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు.

నేడు యు.కొత్తపల్లి మండల సమావేశం

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అబ్రహం లింకన్ సోమవారం తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు కార్యదర్శులు తప్పక హాజరు కావాలని కోరారు అధికారులు ఎవరైనా గైర్హాజరు అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జీవ వైవిధ్యానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

భూమిపై ఉన్న ప్రతి జీవి మానవుడికి ఏదో ఒక రూపంలో ఉపయోగ పడుతున్నందున వాటిని కాపాడడానికి అందరూ కషి చేయాలని న్యాయ వాది రవిశంకర్ పట్నాయక్ పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అభివద్ధి పేరిట సహజ వనరులైన మట్టి, నీరు, గాలి, జంతు, వక్షజాతులను అస్థిరమైన పద్ధతిలో వినియోగించడం వలన జీవవైవిధ్యం దెబ్బతిని సముద్రమట్టం పెరగడం, వరదలు రావడం, హిమపాతాలు కరగడం వంటివి జరుగుతు న్నాయన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి చట్టరీత్యా రక్షణ కూడా ఉందని పట్నాయక్ తెలిపారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఓంనమఃశ్శివాయ, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

గాడిమొగలో వాలంటీర్లను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

జి.మామిడాడలో వాలంటీర్లను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వాలంటీర్లంతా సేవా భావంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం అభినందనీయమని తాళ్లరేవు ఎంపిపి రాయుడు సనీత అన్నారు. గాడిమొగలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, కోరంగిలో సర్పంచ్ పెయ్యల మంగేష్‌ల అధ్యక్షతన నిర్వహించిన సభలలో వాలంటీర్లను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ఎఎంసీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపిపి కొపనాతి లలిత, ఉప సర్పంచులు కొక్కిలిగడ్డ లోకేష్, కె.బైరవమూర్తి, ఎంపిడిఒ అనుపమ, ఎంపిటిసిలు రేకాడి నరసింహ మూర్తి, కామేశ్వరరావు, పోసియ్య, పంచాయతీ కార్యదర్శులు విజెవి రమణ, రామరాజు పాల్గొన్నారు. **పెదపూడి** మండలం జి.మామిడాడలో నాలుగు సచివాలయాల పరిధిలో పైన, రాజుపాలెం గ్రామాల్లో సేవా వజ్ర. సేవా రత్న, సేవా మిత్ర గ్రామ వలంటీర్లను ఘనంగా సోమవారం ఎంపిపి కేతా తులసి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పేపకాలయ వెంకటలక్ష్మి, ఇన్చార్జి ఎంపిడిఒ కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, సర్పంచులు లంక ముని, సుందరపల్లి ప్రమీళ, ఉప సర్పంచి మేడపాటి తాతారెడ్డి, మండల పరిషత్ కోఆప్షనసభ్యుడు కర్రి శ్రీ వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచారకమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం గాడిమొగ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణం, గ్రావెల్ ఫిల్లింగ్ పనులకు ఎంపిపి రాయుడు సునీత, సర్పంచ్ కామాడి గోవలక్ష్మి సోమవారం శంకు స్థాపన చేశారు. పంచాయతీ నిధులు రూ. 25 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం, మరో రూ.10 లక్షలతో ప్రహరీ లోపల గ్రావెల్ ఫిల్లింగ్ పనులు చేపట్ట నున్నట్లు కార్యదర్శి విజెవి రమణ తెలిపారు.ఎఎంసీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, వైస్ ఎంపిపి కొపనాతి లలిత, ఉప సర్పంచులు కొక్కిలిగడ్డ లోకేష్, కె.బైరవమూర్తి, ఎంపిడిఒ అనుపమ, ఎంపిటిసిలు రేకాడి నరసింహ మూర్తి, కామేశ్వరరావు, పోసియ్య పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఆల్రెడీ... అయిపోయారు సార్..! ఎప్పటి నుంచో... మా పని కూడా... వాళ్లే చేసేస్తున్నారు.!

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

-వేసవి వినోదంలో ఆర్‌జెడి నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి ఆకాంక్షించారు. స్థానిక జగన్నాధపురం ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో వి.బి.వి ఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం సోమవారం పాఠ శాల విద్యాశాఖ ఆర్‌జెడి జి.నాగమణి సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈసైన్స్ ప్రయోగాల కార్యక్రమానికి గుంటూరు జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్, జిల్లా సమన్వయ కర్త, రాయపాటి శివ నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. సైన్స్‌లో 54 ప్రయోగాలను విద్యార్థులతో చేయించారు. సైన్సులోని సూత్రాలు, భావనలు, నిర్వచనాలు పై మన ఇంట్లో దొరికే వస్తువులు కాగితాలు, ప్లాస్టిక్ స్ట్రాలు, దారాలు, గాజు గోళీలు, ప్లాస్టిక్ సీసాలు, పి.వి.సి. పైపులు, పెన్సిల్, రబ్బరు బెలూన్లను ఉపయోగించి చిన్న చిన్న ప్రయోగాలు, న్యూటన్ గమన నియమం, ధ్వని జనించే విధానం రాకెట్ ప్రయోగం, స్టీల్ చెంచాలతో ధ్వని గుణము, సంగీత స్వరము. హెడ్ మసాజర్‌తో అనునాదం వంటి చిన్న చిన్న ప్రయోగాలు చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అమేరేశ్వరరావు, కాకినాడ జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె.శ్రీకష్ణ సాయి, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ రిటైర్డ్ టెక్నికల్ అధికారి కె.ధనరాజు, వేసవి వినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. సోమవారం అంతర్జాతీయ జీవవైవిధ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు పెంచుతామని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. **కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో** వేసవి విజ్ఞాన శిబిరం 15వ రోజు అయిన సోమవారం కథలు-భావవ్య క్తీకరణ అంశంపై బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర కృష్ణశ్రీ వివరించారు. కథలు భాషాభివద్ధికి, భావవ్యక్తీకరణకు దోహద పడతాయని, విద్యార్థులు కథా సాహిత్యం చదవాలన్నారు. గునుపూడి సావిత్రి ప్రసాద్ విద్యార్థులకు కథలు వినిపించారు. డ్రాయింగ్ మాస్టారు పి వీరబాబు విద్యార్థులకు చిత్రలేఖనంపై వివరించారు. గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన బాలసహిత్యం పుస్తక ప్రదర్శనను బాలబాలికలు ఆసక్తితో తిలకించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

కాకినాడ ఎంఎస్ఎన్ వేసవి శిబిరంలో విద్యార్థుల ప్రసంగాన్ని వింటున్న ఆర్‌జెడి నాగమణి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జన విజ్ఞానిక వేదక నాయకులు

మద్యపాన నిషేధం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఒక్క కలం పోటుతో మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో జరిగిన సాహితీ స్రవంతి సభలో జన విజ్ఞాన వేదిక మద్యపాన వ్యతిరేక సబ్ కమిటీ ఆధ్వర్యంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సబ్ కమిటీ సభ్యుడు ఎన్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌టి రామారావు తన ప్రభుత్వ హయాంలో మద్యపాన నిషేధం అమలు చేసి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన ఆయనకు శత జయంతి నివాళులర్పిస్తున్నామన్నారు. ఈ పోస్టర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాలల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోషుల కృష్ణ బాబు, వంగలపూడి శివ, దారపురెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

సొంత జిల్లాలకు బదిలీ చేయాలి

• కలెక్టర్, ఎస్పిలకు పోలీసుల భార్యల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ నుండి రంప చోడవరం, చింతూరు సబ్ డివిజన్లలోనో అడవి ప్రాంతంలో పనిచేస్తున్న తమ భర్తలను జీవో నెంబర్ 71 ప్రకారం సొంత జిల్లాలలోకి బదిలీ చేయాలని కోరుతూ పోలీసుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ అధికారి ఎస్ సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాలకు సోమవారం వినతి పత్రాలను సమర్పించారు. 2022లో తూర్పుగోదావరి జిల్లా... జిల్లాల విభజనలో అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా ఏర్పాటు అయినపుడు ఆ జిల్లాలో రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్లకు తమ పోలీస్ భర్తలను బదిలీ చేశారన్నారు. తిరిగి వారి బదిలీల గురించి పాత తూర్పుగోదావరి జిల్లాలో చేయాలని కోరామని తెలిపారు. ఇప్పుడు బదిలీల సమయంలో వారిని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని వారిగా పరిగణించి అదే జిల్లాలో బదిలీ చేస్తున్నారని ఆయా పోలీసుల భార్యలు ఆవేదన వ్యక్తం చేశారు. తామొకచోట తమ భర్తలు ఒక చోట పని చేయడం వల్ల ఆర్థిక బాధలు, కుటుంబ, అనారోగ్య సమస్యలు వల్ల తాము చాలా మనోవేదనలకు గురవుతున్నామని చెప్పారు. ఏజెన్సీ అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండేళ్ల నుండి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారిని సొంత జిల్లా, కాకినాడ జిల్లాలోనూ లేదా మైదాన ప్రాంతాలలోకి బదిలీ చేయాలని కోరుతున్నారు. సోమవారం నుండి ప్రారంభించిన బదిలీలలో తమ భర్తలను సొంత జిల్లాలకు బదిలీ చేసి తమ ఆవేదన అర్థం చేసుకోవాలని పోలీసుల భార్యలు ఎస్పి సతీష్ కుమార్, కలెక్టర్ కృతికా శుక్లాలను వేడుకున్నారు.

సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరుతున్న పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు

నేరాలు ఘోరాలు

వృద్ధుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం పులిమేరు నుంఎతీ చదలాడ రహదారిలో సోమవారం మొక్కలకు నీరు పోస్తున్న గవరసాన వెంకటరావు అనే వృద్ధుడిపై ఒక వ్యక్తి కత్తితో రెండు భుజాలపై దాడి చేసి పరారయ్యాడు. ఈ సంఘటన చూసిన చుట్టుపక్కల వారు వెంటనే గాయపడిన వృద్ధుడిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటన తెలిసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

125 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం జార్జిపేట పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూండగా ఒక వ్యక్తి అక్రమంగా టాటా ఇండికా విస్త కారు లో మద్యం తీసుకువెళుతుండగా అదుపులోకి తీసుకుని మొత్తం 125 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. పిఠాపురం మండలం కుమారపురానికి చెందిన ఎం.రామకృష్ణను అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి అక్రమంగా ఆంధ్రాప్రాంతానికి మద్యం తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు సోమవారం ఎస్సై శేరు నూకరాజు తెలిపారు.ఈ సందర్భంగా రాజోలు సమీపంలోని మలికిపురానికి చెందిన ఉండమెట్ల చిట్టిబాబు, ఉండమెట్ల ప్రసాద్ యాక్టివాబైక్‌పై రాయల్ గోల్డ్ కప్ 750ఎమ్ఎల్ 60 మద్యం బాటిల్స్ ను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బైక్ తో పాటు మద్యంను స్వాధీనం చేసుకున్నా మన్నారు.

మరో ఘటనలో 36 మద్యం బాటిల్స్ స్వాధీనం...

యానాం నుంచి ఇద్దరు వ్యక్తులు గిరియాంపేటకు చెందిన సంగాడి వెంకటరమణ, కర్రి ధర్మారావులు బైక్‌పై వెళుతుండగా అనుమానం వచ్చి కురసాంపేట బ్రెడల్‌కు వద్ద ఆపి తనిఖీ చేయగా వారివద్ద నుంచి మెన్షన్‌హౌస్ 180ఎంఎల్ బాటిల్స్ 36,నాకౌట్ బీర్లు 34 బాటిల్స్ మద్యాన్ని ను భైరవపాలెంకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మోటార్ సైకిళ్ల చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి - ఆలమూరు

నాలుగు మోటార్ సైకిళ్లు దొంగిలించిన నేరం రుజువు కావడంతో ముగ్గురికి రెండేళ్లు చొప్పున కఠిన కారాగార శిక్ష, రూ.ఐదువేల చొప్పున జరిమానా విధిస్తూ ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టులో జడ్జి డాక్టర్ కె.దీప దైవ కృప సోమవారం తీర్పు ఇచ్చారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దపల్లకు చెందిన కంచర్ల జార్జి బిన్నీ, చాపల ప్రసన్న కుమార్, పినపల్లకు చెందిన షేక్ ఇబ్రహీంలు కలసి డిసెంబర్ 2022, జనవరి 2023 నెలల్లో నాలుగు బైకులు దొంగిలించారు. వీటిపై ఫిర్యాదు మేరకు వీరిని అదుపులోకి తీసుకొని విచారించి నేరం ఒప్పుకోవడంతో వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరిచారు. వాదనలు విన్న జడ్జి నిందితులకు పై విధంగా శిక్షలు విధించారని ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి విల్లా శ్రీరాములు వాదనలు వినిపించారు. అందుకు హెడ్ కానిస్టేబుల్ జి.ప్రభాకర్రావు సహకారం అందించారని ఎస్ఐ తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం సెంటర్లో హైవే పక్కనేకొద్ది రోజులుగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై పోలీసులు సోమవారం దాడి చేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేశారు. వివరాలను రావులపాలెం ఎస్ఐ ఎం.వెంకటరమణ వెల్లడించారు. ఒక గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం పై రావులపాలెం సిఐ రజనీ కుమార్, ఎస్ఐ ఎం.వెంకట రమణ సిబ్బంది వ్యభిచార గృహంపై దాడి చేశారు. వ్యభిచార నిర్వాహకులను విటులను అదుపులోనికి తీసుకొని విచారించారు. ఇద్దరు విటులను అదుపులోనికి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వారిని కొత్తపేట కోర్ట్ నందు హాజరు పరిచామన్నారు.

గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమవారం తనిఖీ చేపట్టారు. గోపాలపురం శివారం గంజాయిని అమ్ముతున్న కోరుకొండ మండలం గూడాలకు చెందిన కన్నెం బ్రహ్మయ్య, ఏలూరు జిల్లా పోలవరానికి చెందిన తూరపాటి జమున, గోపాలపురం పెద్దగూడెంకు చెందిన యాళ్ల దుర్గాప్రసాద్, కొయ్యలగూఏనికి చెందిన కుర్రెళ్ల నాగేంద్రలను అరెస్టు చేశారు. వారి నుంచి 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దేవరపల్లి సిఐ ఎ.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - నిడదవోలు

లాడ్జిలో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నిడదవోలు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీనివాసా లాడ్జిలో సోమవారం చోటు చేసుకుంది. మృతుడు నిడదవోలు మండలం తాడిమల్లకు చెందిన కంభంపాటి సత్తిబాబు(33)గా పోలీసులు గుర్తించారు. సత్తిబాబు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో లాడ్జిలో రూమ్ తీసుకున్నాడు. సోమవారం బయటకు రాకపోవడంతో లాడ్జి యజమాని వెళ్లి చూశాడు. ఉరేసుకున్నట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. టౌన్ పోలీసు స్టేషన్ రైటర్ చింత రాజు కేసు నమోదు చేశారు.

యానాం వార్తలు

దేవస్థానం భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్పలో ఉన్న దేవదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దరియాలతిప్ప, సీతారాంనగర్, బాలయోగి కాలనీ గ్రామ పెద్దలు ఆర్ఎఒ మునిస్వామిని కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. దేవస్థానానికి సంబంధించిన భూమిని ఆక్రమించి, అనధికారికంగా మైనింగ్ చేస్తున్నాడని, దానివల్ల రోడ్లు పాడైపోతున్నాయని అందువల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనింగ్ ద్వారా పొందిన అధిక మొత్తాన్ని ప్రభుత్వం ద్వారా రికవరీ చేసు కోవాలని, దేవస్థానం భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, దేవస్థానం భూమని బోర్డు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బెజవాడ నిరంజన్ రావు,మెల్లం చిన్న, సబ్బతి శ్రీనివాసరావు, మోకా బుజ్జి, సబ్బతి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఒకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

గ్రామాల్లో ఆర్ఎఒ పర్యటన

తాగునీరు వ్యర్థాలతో కలుషితమై చెడువాసన వస్తున్నాయని అవే తాగాల్సి వస్తుందని మెట్టకూరు, రమాబాయి నగర్ కనకాలపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిడబ్ల్యుడి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ మేరకు ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో సోమ వారం ఆర్ఎఒ మునిస్వామి ఆయా గ్రామాల్లో పర్యటించారు. త్వరితంగా సమస్యకు పరిష్కారం చూపాలని ఆర్ఎఒ మునిస్వామి స్థానికులు కోరారు. అనంతరం గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంకులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

బిఎస్ఐ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కుటుంబరావు

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్థాపించిన బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది యడ్ల కుటుంబరావు నియమితులయ్యారు. విజయవాడ, ఉండవల్లిలో రాజ్యాంగంలో జరిగిన బౌద్ధ మహాసభలో రాష్ట్ర బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు వై. హరిబాబు, ఉపాధ్యక్షులు మట్టా వెంకట్రావు, రాష్ట్ర బౌద్ధ మహాసభ అధ్యక్షులు పిల్లి రాంబాబులు ఈబ్యాడ్జులను తనకు అప్పజెప్పినట్లు కుటుంబరావు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కుటుంబరావు త కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధ్యతలు తీసుకుంటున్న కుటుంబరావు

విశ్వనాథరెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

అరసం పూర్వ అధ్యక్షులు ఆచార్య కేతు విశ్వనాధ రెడ్డి మృతి కి పెద్దాపురం సాహితీ స్రవంతి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సోమవారం సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణ బాబు మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కథా రచయిత, విమర్శకులు, పరిశోధకులు అయిన విశ్వనాథ రెడ్డి మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటన్నారు. కడప జిల్లా గ్రామ నామాలపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న ఆయన రాయలసీమ తెలుగు కథా సాహిత్యానికి చిరునామాగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ, వంగలపూడి శివకృష్ణ, చల్లా విశ్వనాథం తదితరులు నివాళులర్పించారు.

సుభాష్‌కు 'అరబిందో' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాకు చెందిన వర్ధమాన టెన్నిస్ క్రీడాకారుడు పెనుపోతుల లక్ష్మి సాయి సుభాష్‌కు అంతర్జాతీయ స్థాయి శిక్షణ కోసం అరబిందో ఫార్మ ఫౌండేషన్ రూ. 6 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. ఉప్పాడ కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామానికి చెందిన సుభాష్ ఆంధ్ర ప్రదేశ్ అండర్ -18 నేషనల్ టెన్నిస్ ప్లేయర్‌గా ఉన్నారు. ప్రస్తుతం ఇండియాలో 98వ ర్యాంక్‌లో కొనసాగుతున్న సుభాష్ జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో ప్రతిభకనబరచి ఎన్నో మెడల్స్ సాధించారు. సుభాష్ అంతర్జాతీయ స్థాయి ఆటకు అవసరమైన మెళకువల్లో శిక్షణ పొందడానికి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించని కారణంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం కోరారు. ఎంపి వంగా గీత, కాకినాడ సెజ్ ప్రాజెక్ట్ హెడ్ జి.సీతారామయ్య సోమవారం ఎంపి కార్యాలయంలో ఈ సాయాన్ని సుభాష్ తండ్రికి అందజేశారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఎంపి అభినందించారు. శిక్షణ కోసం పెద్దమొత్తంలో సాయం చేస్తున్నందుకు అరబిందో ఫార్మా డైరెక్టర్లు నిత్యానందరెడ్డి, శరత్ చంద్రారెడ్డిలకు సుభాష్ కుటుంబసభ్యులు కృతజ్ఞలు తెలియచేశారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎంపి గీత అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు

మస్టర్లలో అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాల పట్నంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అక్రమ మస్తర్లు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై పంచాయతీ రాజ్ రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ బోర్డ్ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రాయ భూపాలపట్నంలో బహిరంగ విచారణ జరిపారు. ఈ విచారణలో ఎంత మందికి జాబు కార్డులు ఉన్నాయి, ఎంతమందికి వంద రోజులు పని కల్పించారు, ఎవరి పేరున బోగస్ మస్తర్లు వేశారు అన్న అంశాలపై విచారణ జరిపి బోగస్ మస్తర్లు వేసినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా వారు పర్యవేక్షణ లోపం కారణంగానే బోగస్ మస్తర్లు జరిగాయన్నారు. ఈ మేరకు ఎపిడి భాను ప్రకాష్, ఎంపిడిఒ పి.స్వామిలు నుండి వాగ్మూలం తీసుకున్నారు. ఈ నివేదికను కమిషనర్‌కు అందజేస్తామని, మూడు రోజులలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణలో అంబుడ్స్ మన్ జ్యోతి పాల్గొన్నారు.

గ్రామ సభలో విచారణ చేస్తున్న అధికారులు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కొప్పిశెట్టి సురేష్- అనిత దంపతుల సౌజన్యంతో వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మితాహారం తీసుకోవాలని, వృద్ధాప్యంలో ఆందోళన, ఒత్తిడి, కోపతాపాలు, నిరాశ తగదన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఉప్పును పరిమితంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, డాక్టర్ కుమార్ యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరిస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా అధికారులు

సంక్షేమ హాస్టల్‌లో టెన్త్ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాల్లో చదువుతు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 16 మంది విద్యార్థినీ-విద్యార్థులు, తల్లిదండ్రులను సోమవారం కలెక్టరు కార్యాలయంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియా విద్యార్థులకు జ్ఞాపిక, డిక్షనరీ, ప్రశంస పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి ఎస్‌విఎస్. సుబ్బలక్ష్మి, కాకినాడ, తుని, పెద్దాపురం డివిజన్ల సహాయ బిసి సంక్షేమాధి కారులు టివిబి ప్రసాద్, ఎస్.రాజేశ్వరి, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత గురజనపల్లి జట్టు

ప్రజాశక్తి -కరప

కరప జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న దా క్రికెట్ కార్నివాల్ టోర్నమెంట్ విజేతగా గురజానపల్లి జట్టు నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. సీజన్ వన్‌గా రాత్రి పూట ఫ్లడ్ లైట్ల వెలుగులో ఈ నెల 16వ తేదీ నుంచి కరప యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించిన క్రికెట్ నాకౌట్ టోర్నమెంట్‌లో కరప, కాజులూరు మండలానికి చెందిన 44జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్ లో కరప వారియర్స్, గురజానపల్లి, నక్క వారి పేట, శివ లైన్స్ జట్లు తలపడగా ఈ జట్ల నుండి గ్రాండ్ ఫైనల్ కు గురజానపల్లి, కరప వారియర్స్ జట్టులు చేరుకున్నాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో గురజానపల్లి జట్టు నిర్ణీతమైన 6 ఓవర్సులో నాలుగు వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. కరప వారియర్స్ జట్టు 6 ఓవర్లో ఆరు వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేయ గలిగింది. మూడు పరుగులు తేడాతో విజేతగా గురజానపల్లి జట్టు నిలిచింది. ఫైనల్ లోని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా దివాకర్ గురజానపల్లి, బెస్ట్ బ్యాట్ మాన్ సలాది నాగేంద్ర కరప వారియర్స్, బెస్ట్ బౌలర్‌గా ముద్రగడ అయ్యప్ప స్వామి, ఆల్రౌండర్‌గా సలాది నాగేంద్ర కరప వారియర్స్ గా కైవసం చేసుకున్నారు.

విజేత జట్టు నిలిచిన గురజానపల్లి జట్టురూ 25,000 నగదు, ట్రోఫీని కైవసం చేసుకోగా, రన్నర్స్‌గా కరప వారియర్స్ రూ15వేల నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి వై సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, రెడ్డిపల్లి వర రమేష్, వైస్ ఎంపిపి పి.భీమేశ్వరరావు, పోలిశెట్టి తాతీలు, డాక్టర్ బోండా సూర్యా రావు, గోన శ్రీనివాస్, నక్కా సత్తిబాబు విజేతలకు ట్రోఫీలను అందజేశారు.

ట్రోఫీని అందుకుంటున్న గురజనపల్లి జట్టు

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఏడవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభను కనబరిచిన ఇసుకపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న విద్యార్థులకు గొర్ల వెంకట్రావు మంగయ్యమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ గొర్ల పెద్దిరాజు, భార్య సునీతలు సోమవారం నగదును అందజేశారు పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి లో ప్రతిభ పని కనబరిచిన ఏ.లోకేష్ చంద్ర అర్జున్, పాలెపు సుజాత వెయ్యి రూపాయల చొప్పున, ఏడవ తరగతిలో ప్రతిభను కనబరిచిన నగరపు సత్య ప్రసన్న రూ.500 అందజేసి మెమొరోను అలాగే పంచాయతీ పరిధిలో ఉన్న 20 మంది విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం రిటైర్డ్ హెచ్ఎం దున్న వీరభద్రరావును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి సుబ్బారావు, కెవిఎస్ ప్రసాద్, మూలారెడ్డి, రాజు, ఎ.రామకృష్ణ, పివివి సుబ్బిరెడ్డి, కె.అబ్బిరెడ్డి, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఇటీవల వేరువేరు కుటుంబాల్లో మృతి చెంది, గాయాల పాలైన కుటుంబ సభ్యులను పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదేశాల మేరకు సోమ వారం బాధిత కుటుంబాలను ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. నాగులపల్లికి చెందిన కూనిశెట్టి రాజశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.పదివేలు, పొన్నాడకు చెందిన కాకాడ శేషు కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేలు, కొత్త మూలపేటకు చెందిన గురజాపు సత్తులు గాయాలవడంతో రూ.ఐదు వేలు నగదు అందజేశారు. అనంతరంఉప్పాడ నాయక కాలనీ-2 లో మత్స్యకారులకు వలలు బాగు చేసుకునేందుకు వీలుగా ఉండేందుకు ప్లాట్‌ఫాం నిర్మాణానికి ఎంపిపి నిధులు నుండి రూ.5 లక్షల విడుదల చేసి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, ఎంపిటిసిలు మెరుగు ఎల్లాజీ, అనిశెట్టి సుభాషిని, నడింపల్లి సుగుణ నల్లబాబు, దాకే రాజ్ కుమార్ పాల్గొన్నారు

ప్రమోద్‌కుమార్‌కు అవార్డు

ప్రజాశక్తి-తాళ్లపూడి

శతాధిక కవితలు రచించిన వర్ధమానకవి డాక్టర్ జొన్నకూటి ప్రమోద్‌కుమార్ అంతర్జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మరో అవార్డు అందుకోవడం శుభ పరిణామమని జనహిత సేవా సమితి సభ్యులు అన్నారు. పైడిమెట్టకు చెందినకవి జొన్నకూటి శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని టిజివి కళాక్షేత్రంలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆయన రచించిన 'కాలుష్యం కోరల్లో' కవితను గానం చేసి సత్కారం అందుకున్నారు. సమ్మేళనంలో పాల్గొన్న 150 మంది కవుల్లో ప్రమోద్‌కు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. కార్యక్రమంలో జాతీయ సమన్వకర్త కె.రమా దేవి, జాతీయ మహిళా అధ్యక్షులు సిహెచ్.లలిత, రాష్ట్ర అధ్యక్షులు హరి సర్వోత్తమరావు తదితరులు పాల్గొన్నారు. జనహిత సేవా సమితి సభ్యులు ఉన్నారు.

గోకవరం డిపోను తనిఖీ చేసిన ఆర్‌టిసి ఎమ్‌డి

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ఆర్‌టిసి డిపోను ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు, గ్యారేజీ, డిపో పరిసరాలను పరిశీలించారు, గ్యారేజీ సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ నెలలో అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవర్స్ కండక్టర్స్‌ను అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. సిబ్బంది ప్రయాణికులతో సఖ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడి బ్రహ్మానందరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ డ్రైడే పాటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రతి రోజూ డ్రైడేగా పాటించాలని తణుకులోని జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కేంద్రం సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు ప్రజలకు సూచించారు. రామకృష్ణకాలనీలో ఆయన సోమవారం పర్యటించారు. కార్యక్రమంలో వార్డు హెల్త్ సెక్రెటరీ సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లపూడి

వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా తాళ్లపూడి గ్రంథాలయంలో సోమవారం చిత్రలేఖనంపై ఏలూరుకు చెందిన డ్రాయింగ్ టీచర్ అడదారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. విద్యార్థులతో పలురకాల బొమ్మలు గీయించారు. ఉత్తమ చిత్రాలు గీసిన విద్యార్థులను అభినందించారు. పుస్తక పఠనం, కథలు చదివించి మ్యూజికల్ చైర్స్ ఆడించారు. చదువుతో పాటు ఆటలు, చిత్రలేఖనం వంటి వాటిపైనా దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు నరేష్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల భద్రతకు చట్టం చేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల భద్రతకు చట్టాన్ని తీసుకురావాలని గోపాలపురం విలేకరులు కోరారు. సోమవారం ఈ మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపాలపురం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎ.అనిల్ మాట్లాడారు.కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సిబిఐ కోర్టుకు హాజరవుతున్నారని తెలిసి వార్తలు కవర్ చేసేందుకు వెళ్లిన పలువురు విలేకరులపై అవినాష్‌రెడ్డి అనుచరులు దాడి చేశారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హైదరాబాదులో జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు రామారావు, కృపా రావు, మాణిక్యాలరావు, రత్నకిషోర్, గాబ్రియేల్, హరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరు పరిధిలోని సోమ వారం మండల వైసిపి నాయకులు ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంఎల్ఎ గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ పరంగా అందుతున్న అభివృద్ధి పథకాలపై ఆరాతీశారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S. 62/2006

I.A. 567/2013, I.A. 297/2019

Between:

మండా మురళీకృష్ణ -పిటీషనరు

AND

మండా సుబ్బారాయుడు వగైరాలు -రెస్పాండెంట్లు

R-2: రాయుడు అప్పలకొండ, W/o. శ్రీను, గృహిణి, యు.కొత్తపల్లి, యు.కొత్తపల్లి మండలం.

R-3: అంగాడ అచ్చియమ్మ, W/o. సత్యనారాయణ, గృహిణి, బండగుంట, వి.ఎస్.లక్ష్మి మహిళా కాలేజి ఎదురుగా, సూర్యారావుపేట శివారు, కాకినాడ మండలం.

R-4: కొప్పిశెట్టి నారాయణమ్మ, W/o. వెంకటరమణ, గృహిణి, రమణక్కపేట, పిఠాపురం మండలం.

R-5: అక్కిన వరలక్ష్మి, W/o. సూర్యచంద్రరావు, గృహిణి, మురారి, గండేపల్లి మండలం.

R-6: అక్కిన సూర్యచంద్రరావు, S/o. నరశింహమూర్తి, వ్యవసాయం, మురారి, గండేపల్లి మండలం.

R-7: అక్కిన సత్యవాణి, D/o. సూర్యచంద్రరావు, మురారి, గండేపల్లి మండలం.

R-8: దేశిన సత్యవర్థిని, D/o. సూర్యనారాయణమూర్తి, వేట్లపాలెం, సామర్లకోట మండలం.

R-9: యార్లగడ్డ ఫణిగోపాల్, S/o. కోటయ్య, సామర్లకోట, సామర్లకోట మండలం.

పై నెంబరు పిటీషనును పిటీషనరు ఫైనలు డిక్రీ పిటీషనులో జారీ కాబడిన ఆర్డరును Review చేయమని కోరుతూ దాఖలు చేయడమైనది. సదరు పిటీషను మీయొక్క హాజరుకై **ది.వి. 15-06-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై తేదీనాడు శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు
కాకినాడ కె.వి.వి.చలపతి
13-5-2023 అడ్వకేట్స్, కాకినాడ

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

H.M.O.P.No. 130/2022

బిట్వీన్:

కర్రి శ్రీనివాసు ...పిటీషనరు

మరియు

కర్రి సత్యవాణి ...రెస్పాండెంటు

రెస్పాండెంటు:

కర్రి సత్యవాణి, భర్త: కర్రి శ్రీనివాసు, తండ్రి: బి.అప్పారావు, యోగా ఇన్‌స్ట్రక్టర్, డో.నెం.7-1-21, బాలభవన్ దగ్గర, గాంధీ నగర్, కాకినాడ-533 004.

పై నెంబరు పిటీషను (దావా)లో పిటీషనరు, రెస్పాండెంటు నుండి విడాకులు కొరకు కోర్టు వారిని ఆశ్రయించినారు. రెస్పాండెంటు అయిన మీరు ఎన్నిసార్లు సమన్లు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా నిరాకరించుచున్నారు. కనుక ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ పిటీషను (దావా) **ది.14-06-2023వ మీ యొక్క హాజరు కొరకు వాయిదా వేయడమైనది.** కనుక ఆరోజున అనగా ది.14-06-2023వ తేదీన మీరు ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కాని ఎడల పై పిటీషను (దావా) లో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నల్లం వేణు గోపాలరావు
వాసిరెడ్డి కొండలరావు
కాకినాడ, అడ్వకేట్స్, కాకినాడ.
22-5-23. సెల్: 98494 11285

CHANGE OF NAME

I, **ELIPE ANNAVARAM, W/o. CHINA SATYANARAYANA,** R/o. D.No. 3-193, Pathigondhi Village, P.Mallavaram Grampanchayathi, Tallarevu Mandal, Kakinada Dist., A.P. India. I declare that My Name & My Father and Mother Name was wrongly written as **YELIPE ANNAVARAM & KASI RAMUNA & KASI GANGA** on My **Passport No: N9957208.** The Actual and Correct Name is **ELIPE ANNAVARAM & KASI RAMUDU & KASI GANGALAMMA.** Hence here after all documents & correspondence will be continue with My New Name and My Father & Mother New Name **ELIPE ANNAVARAM & KASI RAMUDU & KASI GANGALAMMA** vide Affidavit Dt. 06-05-2023.

డాక్యుమెంటు పోయినది

నూరానేని కృష్ణచైతన్య S/o రామలింగేశ్వరరావు, వయస్సు 36సం॥, ఆధార్ నెం: 9443 0009 2493 జీడిగుంట వాస్తవ్యుడనైన నేను ది.15-05-2023 తేదీన నిడదవోలులోని జిరాక్స్ షాపులో జిరాక్స్ నిమిత్తం డా.నెం. 2481 ఆఫ్ 1986 నెంబరు గల నా స్థలం లింకు డాక్యుమెంటును తీసుకొని వెళుతుండగా ఆటోలో ఒరిజనల్ లింకు డాక్యుమెంటు జారిపోయినది. కావున సదరు డాక్యుమెంటు దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు చేర్చడం గానీ లేదా క్రింది ఫోన్ నెంబరుకు ఫోన్ చేసినచో నేనే వచ్చి తీసుకొనగలవారము.

అడ్రస్:
డోర్.నెం: 12-16-37/1సి, గాంధీనగర్,
2వ వీధి, నిడదవోలు,
పిన్: 534 301, తూ॥గో॥ జిల్లా
సెల్: 7893728525, 9885360266

అందచేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

సామర్లకోట పురపాలక సంఘం

ఇంజనీరింగ్ విభాగము

ఆర్.ఒ.సి. నెం. 728/2020-ఇ1 తేది. 22-05-2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘ అన్‌టైడ్ (2020-21) రెండవ విడత నిధులతో ఎస్టిమేట్ కాంట్రాక్టు విలువ రూ. 9.88 లక్షలతో 4 పనులను మరియు 15వ ఆర్థిక సంఘ అన్‌టైడ్ (2021-22) 1వ మరియు 2వ విడత నిధులతో ఎస్టిమేట్ కాంట్రాక్టు విలువ రూ. 8.34 లక్షలతో 6 పనులను చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది.23-05-2023 ఉదయం గం॥ 10.30ల నుండి
2. టెండర్లు స్వీకరణకు ముగింపు తేది : ది.30-05-2023 సాయంత్రం గం॥ 4.30ల వరకు

తదుపరి వివరాల కొరకు www.eprocurement.gov.in నందు 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చు.

సం/- **కమిషనరు,** సామర్లకోట పురపాలక సంఘం

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, అమలాపురం

I.A. No. 8/2022 in A.S.S.R. No. 1892/2016

మరియు

A.S.S.R. No. 1892/2016

Between:

తుమ్మలపల్లి శ్రీలక్ష్మి గంగమాంబ
-పిటిషనర్/ అప్పిలెంట్/ 7వ డిఫెండెంటు

మరియు

1. పులవర్తి వీర వెంకట శేషారత్నం, భర్త: లేటు కృష్ణమూర్తి, 70 సం॥లు, డో.నెం. 33-1-36, ఊర్వశి టాకీస్ రోడ్డు, మంగళవారపుపేట, రాజమండ్రి. *-రెస్పాండెంటు/వాది*
2. ఆచంట వెంకట రెడ్డియ్య గుప్త, తండ్రి: లేటు సూర్యనారాయణమూర్తి, 57 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-రెస్పాండెంటు/1వ ప్రతివాది*
3. ఆచంట లక్ష్మి సత్యవతి, భర్త: లేటు వెంకట సూర్యప్రకాశరావు, 68 సం॥లు, బ్యాంక్ ఆఫ్ బరోడా దగ్గర, దుద్దుకూరు (V), దేవరపల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా *-రెస్పాండెంటు/2వ ప్రతివాది*
4. ఆచంట నాగ సూర్యనారాయణమూర్తి, తండ్రి: లేటు వెంకట సూర్యప్రకాశరావు, 40 సం॥లు, బ్యాంక్ ఆఫ్ బరోడా దగ్గర, దుద్దుకూరు (V), దేవరపల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/3వ ప్రతివాది*
5. కొత్త నాగ రాజకుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, 42 సం॥లు, C/o. వి.వెంకటరావు, డో.నెం. 16/బి, 11-10, తంగెళ్ళమూడి (V), ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/4వ ప్రతివాది*
6. సలాది నాగ పద్మిని, భర్త: సుబ్బారావు, 38 సం॥లు, మందరపు వారి వీధి, రైల్వేస్టేషన్ దగ్గర, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/5వ ప్రతివాది*
7. దారా బేబి, భర్త: నాగరాజు, 37 సం॥లు, యల్లావారి వీధి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/6వ ప్రతివాది*
8. ఆచంట నూకరత్నం, భర్త: లేటు వెంకట రెడ్డియ్య, 64 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతినగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
9. సింహాద్రి నాగ వీర వెంకట సత్యసాయి సూర్య లక్ష్మి రాజరత్న కృష్ణవేణి, భర్త: చిన వీరభద్రరావు, 41 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతినగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
10. నాగమల్లి వెంకట సత్యరత్నమాల, భర్త: నాగేంద్రబాల దీపక్, 39 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
11. ఆచంట శ్రీ వెంకట శ్రీనివాస్, తండ్రి: లేటు వెంకట రెడ్డియ్య గుప్త, 37 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*

(రెస్పాండెంట్స్ 8 to 11 లు LR of 2వ రెస్పాండెంటు/ 1వ ప్రతివాది)

ప్రకటన

పై నెంబరు I.A. No. 8/2022 మరియు A.S.S.R. No. 1892/2016 నందు 4వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికి మీరు సదరు నోటీసులు అందుకోని కారణం చేత శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 4వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా సదరు పై నెంబరు పిటిషన్ మరియు అప్పీలు పై కోర్టు నందు ది. 03-07-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. 4, 5 రెస్పాండెంట్లు అయిన మీకు యిందుమూలముగా తెలియచేయుదినది ఏమనగా, సదరు **03-7-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు (న్యాయవాది) గారి ద్వారా గాని హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు మీరు బాధ్యులగుదురని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి యీ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

పొన్నాడ సూర్యారావు
రాజోలు న్యాయవాది, రాజోలు
ది. 21-5-2023 సెల్: 9849123496